


# ప్రజాస్ఫూర్తి
PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 27-09-2025 | సంపుటి - 25 | సంచిక -135 | రూ : 4 | పేజీలు: 8


## ఎంజీబీఎస్ జలదిగ్బంధం

- అనూహ్యంగా ఉప్పొంగిన మూసీ
- జంటజలాశయాల నుంచి 35 వేల క్యూసెక్కుల ప్రవాహం
- అర్ధరాత్రి నీట మునిగిన ఎంజీబీఎస్.. చిక్కుకుపోయిన ప్రయాణికులు
- సీఎం సమీక్ష... ప్రయాణికులను సురక్షితంగా తీసుకురావాలని ఆదేశం



2లో

## మోగనున్న 'స్థానిక' నగారా!

- బీసీ రిజర్వేషన్లపై ఉత్తర్వుల నేపథ్యంలో మార్గం సుగమం
- అధికారులతో సమీక్షించిన సీఎం
- ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్!

హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహాల కోసం ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం ఏర్పాటుచేసింది. ఇందులో ఎన్నికల షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్, ఆ తర్వాత నోటిఫికేషన్ జారీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. శుక్రవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి బీసీ సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. తరువాయి 2లో



### రాష్ట్ర హోదా కోసం
## లడఖ్‌లో అల్లర్లు..

- వాంగ్‌చుక్ ప్రకటనలతో లెహ్‌లో హింసాత్మక ఘటనలు జరిగాయన్న కేంద్రం
- వాంగ్‌చుక్‌కు చెందిన 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్' రిజిస్ట్రేషన్ రద్దు
- లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్రం చెప్పడాన్ని ఖండించిన వాంగ్‌చుక్



2లో



2లో

## వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వండి
### హైదరాబాద్ ఐటీ కంపెనీలకు పోలీసుల సూచన

- బంగాళాఖాతంలో అల్పపీడనంతో హైదరాబాద్‌లో భారీ వర్షాలు
- నిన్న రాత్రి నుంచి నగరంలో ఎడతెరిపిలేని వాన
- చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు, భారీగా ట్రాఫిక్ జామ్‌లు

### రేపు దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్
## 4జీ సేవలు ప్రారంభం

- సేవలను ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- ఇది క్లౌడ్ ఆధారిత నెట్ వర్క్ అని కేంద్ర మంత్రి వెల్లడి
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు 5జీకి సులువుగా అప్ గ్రేడ్ కావొచ్చన్న మంత్రి




2లో

## ఏపీలో ఉద్యోగాల జాతర
### మౌలిక వసతుల్లో మేం నంబర్ 2
#### అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం

- కూటమి ప్రభుత్వంలో 15 నెలల్లో 4.71 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన హైవే పనులు
- 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి
- ఉద్యోగాల వివరాలతో త్వరలో ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు

2లో





## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన
### బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

- బీహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభం
- తొలి దశలో 75 లక్షల మంది మహిళలకు ఆర్థిక సాయం

2లో

## దసరా ఎఫెక్ట్...
### హైదరాబాద్‌విజయవాడ హైవేపై పెరిగిన రద్దీ

- దసరా సెలవులతో ఊరి బాటపట్టిన హైదరాబాద్ వాసులు
- సొంతూళ్లకు జనం.. వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారి
- పంతంగి టోల్ ప్లాజా వద్ద నెమ్మదిగా కదులుతున్న వాహనాలు
- చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల వద్ద అధిక రద్దీ
- ప్రయాణికులతో కిటకిటలాడుతున్న నగరంలోని ప్రధాన బస్టాండ్లు



2లో

# ఏపీలో ఉద్యోగాల జాతర... మౌలిక వసతుల్లో మేం నంబర్ 2: అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం

అమరావతి, సెప్టెంబర్ 26 : రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాలపై నేడు శాసనసభలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల కాలంలోనే రాష్ట్రంలోని వివిధ రంగాల్లో మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది ఉపాధ్యాయులను, ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో 9,093 మందిని, పోలీస్ విభాగంలో 6,100 మందిని నియమించినట్లు తెలిపారు. వీటితో పాటు స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి, వర్క్ ఫ్రం హోం అవకాశాల ద్వారా మరో 5,500 మందికి ఉపాధి లభించిందన్నారు. ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల ద్వారా అత్యధికంగా 3,48,891 మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. ఎవరు, ఎక్కడ, ఏ రంగంలో ఉద్యోగం పొందారనే పూర్తి వివరాలతో త్వరలోనే ఒక పోర్టల్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తొలి తరం యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**మౌలిక వసతుల్లో దూకుడు**

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనే కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. హైవేల నిర్మాణంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రైల్వే రంగంలో రాష్ట్రంలో 145 రకాల పనులు పురోగతిలో ఉన్నాయని, హైదరాబాద్ బెంగళూరు, హైదరాబాద్ చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ల ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖపట్నం రైల్వే జోన్‌ను ప్రారంభించి, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించామని గుర్తుచేశారు.

**పోర్టులు, ఎయిర్‌పోర్టులతో ఆర్థిక ప్రగతి**

లాజిస్టిక్స్ రంగంలో రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం ఉందని చంద్రబాబు తెలిపారు. కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మన రాష్ట్రమే ఉందని, కొత్తగా రానున్న నాలుగు పోర్టుల నిర్మాణంతో ఈ సామర్థ్యం మరింత పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. పోర్టుల నిర్మాణానికి నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకుని పనిచేస్తున్నామని చెప్పారు. మత్స్యకారుల కోసం ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు నిర్మిస్తున్నామని, జల రవాణా కోసం ఇన్‌లాండ్ మార్గాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. విమానయాన రంగం గురించి మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్రంలోని ఇతర ఎయిర్‌పోర్టులలో టెర్మినళ్లు, రన్‌వేలను విస్తరిస్తామని ఆయన సభకు వివరించారు. నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. దసరా ఉత్సవాల విషయంలో విజయవాడ నగరాన్ని దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన కోల్‌కతా, మైసూరు నగరాల సరసన నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర పర్యాటక రంగంలో విజయవాడ దసరా వేడుకలను ఒక ముఖ్యమైన ఆకర్షణగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

## దసరా ఎఫెక్ట్... హైదరాబాద్‌విజయవాడ హైవేపై పెరిగిన రద్దీ

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : దసరా పండుగ సెలవుల నేపథ్యంలో హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తమ సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకునేందుకు వెళ్తున్న ప్రయాణికులతో రహదారి కిక్కిరిసిపోయింది. ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. వాహనాలు నెమ్మదిగా కదలడంతో ప్రయాణ సమయం పెరిగిపోతోంది. చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల వంటి ప్రాంతాల్లోనూ అధిక రద్దీ కనిపిస్తోంది. సొంత కార్లు, ఇతర ప్రైవేట్ వాహనాల్లో ప్రజలు భారీగా బయలుదేరడమే ఈ రద్దీకి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మరోవైపు, నగరంలోని ప్రధాన బస్ స్టేషన్లు కూడా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. పండుగ కోసం ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండటంతో బస్టాండ్లన్నీ జనంతో నిండిపోయాయి. సొంత వాహనాల్లో వెళ్లేవారు, బస్సుల్లో ప్రయాణించేవారితో హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లే అన్ని మార్గాల్లోనూ పండుగ సందడితో పాటు ట్రాఫిక్ రద్దీ నెలకొంది.

## రాష్ట్ర హోదా కోసం లడఖ్‌లో అల్లర్లు.. సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టు

లడఖ్, సెప్టెంబర్ 26 : లడఖ్ రాష్ట్రాన్ని సాధించేందుకు ఉద్యమిస్తున్న కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లడఖ్‌లో చోటుచేసుకున్న అల్లర్లకు కారకుడిగా సోనమ్‌ను పేర్కొంటున్నారు. యువతను ఆయన రెచ్చగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం వాంగ్‌చుక్ చేసిన ప్రకటనల వల్లే లేహ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఆయనపై బెయిలుకు అవకాశం లేని జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఏ) కింద అభియోగాలు మోపారు. లడఖ్‌లో జరిగిన అల్లర్లలో నలుగురు మృతి చెందగా, సుమారు 90 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. వాంగ్‌చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే ఈ ఘర్షణలకు కారణమని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. 24 గంటలు గడవకముందే 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్' రిజిస్ట్రేషన్‌ను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. ఆ తర్వాత రోజే ఆయన అరెస్టు జరిగింది. మరోవైపు, లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పేర్కొనడాన్ని వాంగ్‌చుక్ ఖండించారు. అసలు సమస్యను పక్కనపెట్టి తనను బలిపశువును చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సమంజసమైన నిర్ణయం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

## రేపు దేశవ్యాప్తంగా
## బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ సేవలు రేపు అందుబాటులోకి రానున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సేవలను శనివారం ప్రారంభించనున్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ 4జీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం గమనార్హం. ఇది క్లౌడ్ ఆధారిత నెట్‌వర్క్ అని, భవిష్యత్ అవసరాలకు తగినట్లు 5జీకి సులువుగా అప్‌గ్రేడ్ అవ్వొచ్చని టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. సెప్టెంబర్ 27న బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను దేశవ్యాప్తంగా సుమారు 98 వేల సైట్లలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. పలు రాష్ట్రాల్లో ఒకేసారి ప్రారంభోత్సవం జరగనుందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒడిశాలోని జార్సుగూడా నుంచి ఈ నెట్‌వర్క్‌ను ఆవిష్కరించనున్నారు. గౌహతిలో జరిగే కార్యక్రమంలో మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొంటారు.

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన.. బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

ఢిల్లీ, సెప్టెంబర్ 26 : బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. "ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోంది" అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు, కోటికి పైగా జీవికా దీదీలతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం: కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్ని నివేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై ప్రజల విశ్వాసం కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వండి..
## హైదరాబాద్ ఐటీ కంపెనీలకు పోలీసుల సూచన



హైదరాబాద్, సెప్టెంబర్ 26 : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానకు నగర జీవనం స్తంభించిపోయింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నగరంలోని ఐటీ కంపెనీలకు కీలక సూచనలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' ప్రకటించాలని కోరారు. నగరంలోని అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మియాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్టతో పాటు సికింద్రాబాద్, ఉప్పల్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, ఖైరతాబాద్ వంటి అన్ని ప్రధాన ప్రాంతాల్లోనూ ఏకధాటిగా వర్షం కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపిస్తుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఐటీ కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కంపెనీలు సహకరించాలని, ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే వెసులుబాటు కల్పించాలని తెలిపారు. ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమవడం వల్లే తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఎంజీబీఎస్ జలదిగ్బంధం

హైదరాబాద్ : ఎగువన కురిసిన భారీ వర్షాలతో జంట జలాశయాల గేట్లు ఎత్తి భారీగా వరదను దిగువకు వదలడంతో హైదరాబాద్ నగరం మధ్యలో మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మహోగ్రరూపం దాల్చింది. చాదర్‌ఘాట్ లోలెవల్ వంతెన పైనుంచి ఆరు అడుగుల మేర, మూసారాంబాగ్ వంతెనపై నుంచి 10 అడుగుల మేర వరద ప్రవహించింది. ఎంజీబీఎస్‌లోకి వెళ్లే రెండు బ్రిడ్జిలు నీట మునిగాయి. మూసీ వరద బస్టాండ్‌లోకి చేరింది. వేల మంది ప్రయాణికులు బస్టాండ్‌లో చిక్కుకుపోయారు. ప్రయాణికులను సురక్షితంగా బయటికి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి పోలీసు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. పరిస్థితిని స్వయంగా అర్ధరాత్రి సమీక్షించారు. మూసీ అంతకంతకు పెరగడంతో పరీవాహక కాలనీల్లో జనాలు అర్ధరాత్రి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో జంట జలాశయాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్(గండిపేట నిండుకుండలా ఉన్నాయి. గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు ఎగువన కురిసిన వర్షాలతో జంట జలాశయాల్లోకి ప్రవాహం పెరిగింది. దీంతో 13,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఎగువ నుంచి ప్రవాహం పెరగడంతో రాత్రి 8 గంటల తర్వాత 35 వేల క్యూసెక్కుల నీటిని వదలడంతో మూసీ పొడవునా భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల కాలంలో ఇంత ప్రవాహం మూసీలో ఎప్పుడూ లేదు. మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద పురోగతిలో ఉన్న పైవంతెన నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది.

## మోగనున్న 'స్థానిక' నగారా!

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహణ కోసం ముందుకెళ్లాలని, ఎన్నికల సంఘానికి ఈ మేరకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీనికి అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు ఇవ్వగా... దీన్ని పంచాయతీరాజ్ అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. మరోవైపు వార్డులు, గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, ఎంపీపీ, జడ్పీ ఛైర్‌పర్సన్ రిజర్వేషన్ల ఖరారుపైనా పంచాయతీరాజ్ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.

**సన్నద్ధతపై సమావేశం**

రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం ఉదయం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధతపై ప్రభుత్వపరంగా సమాచారాన్ని సీఎస్, డీజీపీ వివరించనున్నారు. వార్డులు, గ్రామాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, స్ట్రాంగ్ రూంలు, ఎన్నికల సిబ్బంది వివరాలను అధికారులు తెలియజేయనున్నారు. దీని ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకోనుంది.

**నేడు మహిళా రిజర్వేషన్ల ఖరారు**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే వార్డులు, గ్రామాలు, మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసింది. రిజర్వ్‌డ్ స్థానాల్లో 50 శాతం స్థానాలను మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో శనివారం ఎంపిక చేస్తారు. మహిళా జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ హైదరాబాద్‌లో, మహిళా జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కలెక్టర్లు జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తారు. ఎంపీడీవోలు వార్డులు, ఆర్డీవోలు గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల్లో మహిళా రిజర్వేషన్ స్థానాలను ఎంపిక చేస్తారు. ఈ మేరకు రాజకీయ పార్టీలకు సమాచారం అందించారు. మహిళా రిజర్వేషన్ల ఖరారు అనంతరం వీటితోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లన్నింటికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ శనివారమే జారీ చేస్తారు.

# 'కొత్త' రోగాలకు స్వాగతం..!

* సర్వజన ఆస్పత్రిలో పడకేసిన పారిశుధ్యం
* ఎక్కడ చూసినా దుర్గంధంతో రోగుల ఇక్కట్లు
* పారిశుధ్యంపు కరువైన పట్టింపు



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : వర్షాకాలం సీజన్ వచ్చిందంటే వివిధ రకాల జ్వరాలు, దగ్గు, జలుబుతోపాటు ఇతర వ్యాధులతో ప్రజలు ఆస్పత్రులకు క్యూ కడుతుంటారు. ఆస్పత్రికి వెళ్తే మా రోగం కాస్తయినా తగ్గుతుందని భావిస్తుంటారు. కాని ఈ ఆస్పత్రికి వస్తే మాత్రం ఉన్న రోగం పోవడమేమోకాని, కొత్తరోగం మాత్రం తప్పకుండా వస్తుందని అంటున్నారు భద్రాద్రి జిల్లా ప్రజలు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న పారిశుధ్య లోపంతో ప్రజలు ముక్కున వేలేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. చికిత్స కోసం వస్తే అదనంగా రోగాలు అంటించుకోవాల్సి వస్తుందేమోనని జంకుతున్నారు. పారిశుధ్యలోపం కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నా సర్వజనాస్పత్రి అధికారులు కాని, సిబ్బంది కాని పట్టించుకోకపోవడం పట్ల రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాల్సి ఉండగా, వారంలో ఒక్కసారి కూడా వార్డులు శుభ్రం చేయడంలేదని కొందరు రోగులు పెదవివిరుస్తున్నారు. వార్డులను, ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి సరిపడా సిబ్బంది లేకపోతే వెంటే నియమించుకోవాలని



డిమాండ్ చేస్తున్నారు.

**కంపు కొడుతున్న వార్డులు**

వివిధ వ్యాధులతో చికిత్స కోసం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు పలు వార్డుల్లో చేరి చికిత్స పొందుతున్నారు. అయితే వార్డుల పక్కన ఉన్న చెత్త కారణంగా దోమలు వ్యాప్తి చెంది, అవి వార్డుల్లోకి కిటికీల ద్వారా ప్రవేశిస్తున్నాయని, రోగులను ఆ దోమలు కుట్టడం వల్ల కొత్త రోగాలు అంటుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు వార్డులను డెటాయిల్ వంటి లిక్విడ్స్‌తో శుభ్రం చేసి, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని రోగులు, వారితో వచ్చిన బంధువులు కోరుతున్నారు.

**ఆసుపత్రి ప్రాంగణం చెత్తమయం**

కొందరు రోగులు, వారి బంధువులు కూడా ఆస్పత్రి అనే విషయాన్ని మర్చిపోయి వారు తీసుకువచ్చిన టిఫిన్ కవర్లు, భోజనం ప్లేట్లు, తాగేసిన కొబ్బరి బోండాలను ఆస్పత్రి ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. ఆస్పత్రి పారిశుధ్య సిబ్బంది వాటిని పూర్తిగా ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో వాటిల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం, సగం తినేసిన ఆహార పదార్థాలు కుళ్లిపోయి ఈగలు వాలడం వల్ల దుర్వాసన వెదజల్లుతోంది. రోగులు సైతం పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాల్సిన అధికారులు, ఆస్పత్రి సిబ్బంది కూడా చూసీ చూడనట్లు వదిలేయడంతో కొందరు రోగులు వారికి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తుండటం కారణంగా ఆస్పత్రి ప్రాంగణం మొత్తం చెత్తమయంగా మారుతోంది. ప్రతిరోజు వైద్యులు వార్డులను పరిశీలిస్తూ రోగులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్తకుండీలు ఏర్పాటు చేసి, వాటిలో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆ చెత్తకుండీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ వంటివి చల్లించాలని పలువురు కోరుతున్నారు.

**నిబంధనలు ఎక్కడ?**

ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులకు వైద్యం కోసం వెళ్లలేని నిరుపేద ప్రజలు ప్రభుత్వాస్పత్రులకు వస్తుంటే వైద్యం మాట అటుంచితే వారికి ఆస్పత్రి ప్రాంగణాన్ని చూసి ఉన్న రోగం కాస్తా ఎక్కువవుతుందని అంటున్నారు. పేషెంట్లకు ఆసరాగా ఉండటానికి వచ్చిన బంధువులు గుట్కా, పాన్ మసాలా తిని గోడలపై ఉమ్మివేయడం ఇక్కడ సాధారణమైంది. గతంలో ఇలాంటి చర్యలకు జరిమానాలు విధిస్తామని ఆసుపత్రి ప్రాంగణంలో బోర్డులు పెట్టినా.. ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యాలయంగా ఉండాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి, నిర్లక్ష్యం వల్ల రోగాల నిలయంగా మారకూడదు. అధికారులు వెంటనే స్పందించి పారిశుధ్యం పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం శుక్రవారం రాజపేట మండలంలో పలువురు నిర్వహించారు. రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ రాజపేట జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుక లు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ డి ఓ కె నాగవేణి, ఏ కిషన్ ల, ఇన్నారెడ్డి, కార్యాలయ సిబ్బంది,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.రాజాపేట రజక సంఘం అధ్యక్షులు ఐరేని అంజయ్య అధ్యక్షతన మహాత్మగాంధీ కూడలిలో ఐలమ్మ జయంతిని రజక సంఘం తరపున చేయగా ఈ కార్యక్రమంలో రాజాపేట మండల రజక సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుమలేష్, ఎర్ర గోకుల జస్వంత్, సంగం మధు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడు, జూపల్లి ప్రవీణ్, వరిమడ్ల కనకయ్య, ఎస్ నాని, ఐరన్ పరశురాం, సంగం ఆంజనేయులు, కుమార్, కోయ లక్ష్మినరసి, బూరుగు శేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బెడిదె వీరేశం, చింతల దాసు, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకాల ఉపేందర్, బొంగోని ఉప్పలయ్య లున్నారు.రఘునాథపురం గ్రామంలో మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్, పాల సంఘం మాజీ చైర్మన్ వడ్లకొండ రమేష్, వడ్లకొండ నారాయణ, కృష్ణ, శేఖర్, బాలస్వామి,రాజు తదితరులున్నారు.

## భూమి, భుక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ




అందోలు, ప్రజాస్ఫూర్తి: చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అందోలు మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర నారి చాకలి ఐలమ్మ ఆనాడు భూస్వాములకు వ్యతిరేకంగా వెట్టి చాకిరిని నిర్మూలించాలని భూమి, భుక్తి కోసం, ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. చాకలి ఐలమ్మ కౌలుకు భూమిని తీసుకొని కష్టపడి పండించిన ధాన్యాన్ని భూస్వాములు అక్రమంగా లాక్కొని చిత్రహింసలకు గురి చేశారని తెలిపారు.ఆమె భూస్వాముల ఆగడాలను ఎదిరించి సాయిధ పోరాటం నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ మనమందరం ఆమె అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం గ్రామ అధ్యక్షుడు భూమయ్య, ఉపాధ్యక్షుడు ప్రభు, సభ్యులు దత్తయ్య, భూమయ్య,శంకరయ్య, ఈశ్వరయ్య, రవి, జగన్, వెంకటేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

* జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్




ప్రజాస్ఫూర్తి , భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్ అన్నారు. శుక్రవారం వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్ రజక సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు నేరేళ్ల రమేష్. పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రజక సంఘం నాయకులు ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ బస్టాండ్ సూపర్ బజార్ సెంటర్లలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రజక సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రమేష్ రజక మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో గ్రూప్-1 సాధించిన ఖమ్మం యువతి

* **డీపీఓగా ఎంపికైన ఇంజినీరింగ్, న్యాయశాస్త్ర పట్టభద్రురాలు బొప్పన అనుష**
* **ఎల్ఎల్‌బీలో రెండు స్వర్ణ పతకాలు**
* **ఖమ్మం యువతి బొప్పన అనుష పట్టుదలతో చదివి గ్రూప్ 1 సర్వీసులో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) పదవిని సాధించి రాష్ట్రానికి వన్నె తెచ్చారు. తాజాగా వెలువడిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-1 ఫలితాల్లో ఆమె ఈ అద్భుత విజయాన్ని సాధించారు.**



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : ఖమ్మం యువతి బొప్పన అనుష పట్టుదలకు ప్రతిభ తోడై ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 112వ ర్యాంకు, మల్టీ జోన్ 1 పరిధిలో 62వ ర్యాంకు సాధించి డీపీఓగా ఎంపికయ్యారు. ఈ విజయం ఆమె కఠోర శ్రమకు, అంకితభావానికి నిదర్శనం.

**విద్యా నేపథ్యం, కృషి**

అనుష విద్యాభ్యాసం ఒక పట్టుదలతో కూడిన ప్రయాణం. ఆమె తొలుత బీటెక్ (కంప్యూటర్ సైన్స్) పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (న్యాయశాస్త్రం) అభ్యసించి, అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. అందులో ఆమె ఏకంగా రెండు స్వర్ణ పతకాలను (గోల్డ్ మెడల్స్) అందుకున్నారు. ఈ విజయాల స్ఫూర్తితోనే గ్రూప్ 1 పరీక్షలకు సిద్ధమై, తొలి ప్రయత్నంలోనే ఉన్నత ర్యాంకు సాధించారు. సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు అంకితభావంతో చదివిన అనుష విజయంపై ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. కాగా అంజనాద్రి రెసిడెన్సీ, వెంకట రమణ కాలనీ, గోకుల్ ప్లాట్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్ లో నివాసం ఉంటున్న అనుష తల్లిదండ్రులు బొప్పన చంద్రశేఖర్ రావు, బొప్పన పద్మావతి, ఆమె భర్త ఎం. సంతోష్‌లు తమ సంతోషాన్ని పంచుకున్నారు.



## హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం

* **బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : హైడ్రా బాధితులకు అండగా నిలుస్తామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శుక్రవారం పర్యటించి ఇటీవల హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్లను, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 307లో ఏళ్లకు ఏళ్లుగా నివాసం ఉంటున్న రెక్కాడితే గానీ డొక్కాడని పేదవాళ్లు ఉంటున్న నివాసాలను, పండుగ పూట అధికారులు కూల్చివేయడం దారుణమన్నారు. ఈ కూల్చివేతలపై త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి పూర్తి సమాచారం అందజేసి నిజమైన బాధితులకు అండగా ఉండి వారికి న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ హెచ్ బి కాలనీ లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



రాజాపేట ,ప్రజా స్ఫూర్తి : ఉప్పల్ నియోజకవర్గం నాలుగవ డివిజన్ మీర్పేట్ హెచ్ బి కాలనీ లో ఇందిరా గాంధీ చౌక్ దగ్గర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపడం జరిగింది మరియు వీరనారి చాకలి అయిలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్ శ్రీనివాస్, జన్నీ,గిరి,బాలనర్సింహా, శంకర్,సురేష్ గౌడ్, సమ్మయ్య, నిక్కీ, ప్రవీణ్, శ్రీనివాస్, రమేష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్, ఎన్ ఎస్ యు ఐ ఉప్పల్ నియోజకవర్గం నాయకులు కిషోర్ బండిరాల,కిరణ్, సంతోష్, సందీప్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు , హెచ్ బి కాలనీ రజక సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ గ్రామం లో ఘనంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్ ముఖ్య అతిథిగా హజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో నేడు ఐదవ రోజున అన్నపూర్ణాదేవి అవతారం సందర్భంగా, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తీరం దాటనున్న వాయుగుండం.. కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

విశాఖపట్నం: వాయవ్య, మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. పశ్చిమ దిశగా కదిలి మరికొద్ది గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథ్‌కుమార్ తెలిపారు. శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్లు చెప్పారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, పశ్చిమగోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి

* **పెత్తందార్లు, ప్రజా వ్యతిరేక పాలకులపై పోరాటాలు చేద్దాం**

కంచర్ల జమలయ్య

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనంగా అంతా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. ఐలమ్మ జయంతిని పురుస్కరించుకుని స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ధీరత్వానికి, పోరాట పటిమకు ఆమె ప్రతీక అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం తిరుగుబాటు చేసిన ఆమె పోరాట పటిమ చిరస్మరణీయం అన్నారు. చేతికందిన వంటను దొరలు దౌర్జన్యంగా దోచుకునే ప్రయత్నం చేస్తుంటే ఆమె ప్రతిఘటించి ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని నింపిందన్నారు. అప్పటి రోజుల్లోనే జనాల్లో చైతన్యాన్ని నింపి పెత్తందార్లను తరిమికొట్టిందని చెప్పారు. ఇలాంటి వీరనారిని అంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా హక్కులను, కార్మిక చట్టాలను కాలరాస్తోందని, ప్రజలకు శ్రేయస్కర పాలనను అందించాల్సిన ప్రభుత్వాలు ప్రజలపై పెత్తనం చేస్తూ ప్రజా ఆస్తులను లూటీ చేస్తూ బడా కంపెనీలకు కారుచౌకగా కట్టబెడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందన్నారు. ఇలాంటి పాలకులపై ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని



పిలుపునిచ్చారు. మతాలు, కూలాలపేరుతో చిచ్చురేపుతున్న కషాయి వాదులను అంతా ఏకమైన గద్దెదింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి,జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్ నేరెళ్ల రమేష్ సిపిఐ నాయకులు ధర్మరాజు రామకృష్ణ ఎస్కే జలీల్ సోమయ్య చింతల్ రాజు బిసి సంఘం నాయకులు అజితు జంగంపల్లి రాజు నాగేలి మల్లయ్య మోహన్ ప్రసాద్ మురళి మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్ కే. షాహిన్ తది తరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

: **సీఐ తాటిపాముల సురేష్**



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న బెల్టు షాపులు నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ హెచ్చరించారు. శుక్రవారం ఇల్లందు పోలీస్ స్టేషన్లో బెల్టు షాప్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాత్రి పది గంటల తరువాత బెల్టు షాపులను మూసివేయాలని సూచించారు. ముఖ్యంగా బెల్టు షాపులలో సిట్టింగ్ ఏర్పాటు చేయవద్దన్నారు. అదేవిదంగా బెల్టు షాపుల వద్ద ఘర్షణలు జరగవద్దని, అలా ఘర్షణలు జరిగితే బెల్ట్ షాప్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యం కోసం వచ్చే నిరుద్యోగులు, యువకుల వద్దనుండి వస్తువులను తనఖా పెట్టుకుని మద్యం ఇవ్వడం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని, అలాంటివి మరలా పునరావృతమై, వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బెల్ట్ షాపుల వద్దకు అనుమానిత వ్యక్తులుగా కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా గంజాయి సేవించి వచ్చే వారి వివరాలు సైతం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సూర్య, హసీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## మాలోత్ దిలీప్ కుమార్ ని ఆశ్రయించిన రైతులు



ప్రజాస్ఫూర్తి , ఇల్లందు: హైదారాబాద్ లో శుక్రవారం దిల్ ఖుష్ గెస్ట్ హౌస్ లో నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని కలిసి జే కే ఓ సి విస్తరణలో భూములు కోల్పోతున్న విజయలక్ష్మి నగర్ తిలక్ నగర్ గ్రామ పంచాయితీ వ్యవసాయ రైతులు మహాశక్తి ఆర్గనైజేషన్ మాలోత్ దిలీప్ కుమార్ ని ఆశ్రయించగా నేషనల్ ఎస్ సి, ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేశారు.ఎస్ సి, ఎస్టీ కమిషన్ 2609 2025 నా సింగరేణి యాజమాన్యం విచారణకు హాజరు కావాలి అని నోటీస్ ఇచ్చారు. సింగరేణి యాజమాన్యం విచారణకు హాజరు కాలేదు త్వరలోనే రెవిన్యూ , సింగరేణి అధికారులను పిలిపించి రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తామని హుస్సేన్ నాయక్, రైతులకు అఖిల పక్షం కమిటీ నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో విజయలక్ష్మి నగర్ మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, మాలోత్ దిలీప్, ఎట్టి హరికృష్ణ,వడ్ల శ్రీను తేజవత్ లాలు, బానోత్ హరిసింగ్, బానోత్ నరేష్, రాములు, శంకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ సురేష్ కు జోహార్లు అర్పించిన టిడబ్ల్యూజేఎఫ్



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మల్కాజిగిరి నియోజక వర్గం పరిధిలో గత రెండు దశాబ్దాలకు పైగా వివిధ పత్రికల్లో పని చేస్తూ సామాజిక ఆర్థిక దోపిడీ వివక్షత పట్ల తన వాదనలు వినిపించే సీనియర్ జర్నలిస్ట్ మండే సురేష్ ఇక లేరు. గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ గురువారం గుండె పోటు కారణంగా మరణించారు. వారి మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి జోహార్లు అర్పించారు. టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కె సలీమ సురేష్ పార్థీవ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబా ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి హరి ప్రసాద్, మల్కాజ్గిరి టి డబ్ల్యూ జెఎఫ్ నాయకులు మల్లేష్ గౌడ్, సత్య, సుధాకర్, సురేష్ తదితరులు ఉన్నారు.

## అన్నపూర్ణ అవతారంలో అమ్మలగన్నయమ్మ..

* **పట్టు వస్త్రాలు సమర్పించిన జోగాల మాణయ్య, సుజాత దంపతులు..**

ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు...

అందోలు, ప్రజాస్ఫూర్తి : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అందోలు మండలంలోని కన్సాన్పల్లి గ్రామంలో ఘనంగా జరుగుతున్నాయి. ఐదవ రోజు అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమంలో భాగంగా మొదటగా గణపతి పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు వంటి పూజా కార్యక్రమాలను పురోహితులు ఆనంద్ శర్మ ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా జోగాల మాణయ్య సుజాత దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఎరుపు రంగు చీరను అమ్మ వారికి అలంకరించి రవ్వ కేసరి, పాయసం, పులిహోర ను నైవేద్యంగా సమర్పించారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవత శ్రీ



అన్నపూర్ణదేవి అని, అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని భక్తులకు పురోహితులు వివరించారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఇల్లందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఉద్యమ రథసారథి టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో, జగదంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచాన్ని చాటి చెప్పిన నిప్పుకనిక మన తెలంగాణ.చాకలి ఐలమ్మ , జయంతి సందర్భంగా ఇదే మా నమస్సుమాంజలి.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్,బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు టౌన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ. భాహుసింగ్, మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోశం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్, మరియు యువజన నాయకులు గిన్నరపు మహేందర్, రాచపల్లి శ్రీను, కడ కంచి వీరస్వామి, లలిత్ కుమార్ పాసి,, కిషన్ పాసి, తుంగ మహేష్, బజారు సత్యనారాయణ, నెమలి నిఖిల్, మునుగంటి శివ , నరపక వసంత్ ,రాచపల్లి శీను, సర్దార్, పరికపల్లి రవి, నారపాక యాకయ్య, ఇమ్రాన్ ,ఎస్.కె. కాజా,రాంలాల్ పాసి, మహిళా నాయకులు, బొబ్బి భాగ్య, బీబీ, మదర్ బి, మౌనిక, నూర్జహాన్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పోలీస్ స్టేషన్లో ఏసీబీ రైడ్

* **స్టేషన్ బెయిల్ కోసం రూ.40 వేలు లంచం డిమాండ్ చేసిన ఎస్సై రంజిత్**
* **ఎస్సై అరెస్టు చేసిన ఏసీబీ డీఎస్పీ**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో అవినీతి అధికారులపై ఏసీబీ కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మణుగూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై రంజిత్ను ఏసీబీ అధికారులు లంచం కేసులో అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే ఒక కేసులో స్టేషన్ బెయిల్ మంజూరు చేయాలంటే రూ.40,000 లంచం ఇవ్వాలని ఎస్సై రంజిత్ బాధితుడిని ఒత్తిడి చేసినట్లు సమాచారం. డబ్బులు ఇవ్వకపోతే కేసు విషయంలో సహకరించబోమని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్సై వరుస ఫోన్ కాల్స్ ద్వారా డబ్బులు డిమాండ్ చేశారు.తన వద్ద ఉన్న ఆడియో, వీడియో ఆధారాలతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో, కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్కుమార్ సిబ్బందితో కలిసి మణుగూరులో సుదీర్ఘ ఆపరేషన్ నిర్వహించారు.



ఆ ఆపరేషన్లో ఎస్సై రంజిత్ను పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ సెలవులో ఉండటంతో, ఈ ఆపరేషన్ను కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులు అర్పించారు.ఎస్పీ తో పాటు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ , ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని



చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఇలాంటి పోరాట యోధుల ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,రవి,లాల్ బాబు,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్టీచర్స్ మీటింగ్



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం, జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్టీచర్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ మీటింగ్స్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, విడుదలైన నిధులు, ఆన్లైన్ క్లాసులు, శిక్షణా కార్యక్రమాలు వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విశేష స్పందన చూపారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొత్తగూడెంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్. వెంకటేశ్వరరావు హాజరై తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలలు చేస్తున్న కృషిని ఆయన వివరించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన 14 కళాశాలల మీటింగ్స్కు విశేషమైన స్పందన లభించిందని అధికారులు తెలిపారు.

## పోస్ట్ మెట్రిక్ వర్కర్లు, అవుట్సోర్సింగ్ వర్కర్ల పెండింగ్ వేతనాల కోసం రిలే నిరాహార దీక్ష



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: పోస్ట్ మెట్రిక్ వర్కర్లు, అవుట్సోర్సింగ్ వర్కర్లు గత పదిహేను రోజులుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం, తమ పెండింగ్ వేతనాల కోసం రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి దీక్షకు మద్దతుగా ఈ రోజు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారికి సంఘీభావాన్ని తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక నాయకులు దిండిగాల రాజేందర్ , రంగనాథ్ మాట్లాడుతూ వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని, ప్రజల ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఉద్యోగులను ఇబ్బందుల పాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భావ్ సింగ్, జబ్బర్, మహేందర్,ఎర్రబెల్లి కృష్ణయ్య, వసంతరావ్, లలిత్ కుమార్ పాసి,దేరంగుల పోషం, రామ్లాల్, రమేష్, కడకంచి వీరస్వామి, రవి, ఇమ్రాన్,సర్దార్, బజారు సత్యనారాయణ, నిఖిల్, బీబీ, నూర్జహాన్, భాగ్య, మౌనిక, మాదర్బీ, ఉమ, వెంకటనారాయణ, ఖాజా, మహేష్ పాల్గొన్నారు.

## కలెక్టర్ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మల్లాపూర్ గ్రామ సర్వే నంబర్లు 44, 45లోని ఎన్ ఎఫ్ సి వదిలిపెట్టిన ఖాళీ స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రూనగర్ కాలనీ ఎదురుగా ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టి ఎస్ ఐ ఐ సి కు చెందిన తెలిపారు.గతంలో ఈ స్థలాన్ని టి ఎస్ ఐ ఐ సి మౌలాలి ఐ ఏ ఎల్ ఏ కి ప్రభుత్వం అప్పగించిందని గుర్తు చేశారు. ఈ ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని స్థానికుల కోరిక మేరకు కమ్యూనిటీ హాల్, పార్కు వంటివి నిర్మిస్తే ప్రజలకు మేలవుతుందని సూచించారు. అలాగే ఎన్ ఎఫ్ సి నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను నిలిపివేయాలని కలెక్టర్ను కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, ఆకుల మహేందర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ప్రజా స్ఫూర్తి , ఇల్లందు: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అయిన చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే &బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బానోత్ హరి ప్రియ నాయక్ ఆదేశాల మేరకు ఈరోజు ఇల్లందు పట్టణంలోని జెకే కాలనీ వద్ద గల భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం నందు ఇల్లందు పట్టణ మరియు మండల ముఖ్య నాయకులు చాకలి (చిట్యాల)ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పార్టీ రేణుక ,బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు దుంపటి కృష్ణ, జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ మాట్లాడుతూ. భూమి కోసం ,భుక్తి కోసం తిరుగుబాటు చేసిన నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ గారి పోరాటం, త్యాగం చిరస్మరణీయం అని, తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి అని నిజాం పరిపాలనలో విష్ణూర్ దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు,తెలంగాణ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని, భూస్వాములు తమ భూమిలోని పంటను స్వాధీనం చేసుకునే సమయంలో చాకలి చిట్యాల ఐలమ్మ, తన పంటను కాపాడుకోవడం ద్వారా భూస్వాములకు వ్యతిరేకంగా నిలిచిన ధీరత్వమైన చర్య అనేకమంది భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడడానికి స్ఫూర్తినిచ్చిందని చాకలి (చిట్యాల) ఐలమ్మ ధైర్యం మరియు సామాజిక ఆర్థిక పరిణామాల్లో స్త్రీ శక్తికి ప్రతీకంగా నిలుస్తుందని తెలంగాణ సమాజానికి ఆమె చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర



తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కెసిఆర్, ఆనాటి తెలంగాణ ప్రభుత్వం చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతిని అధికారికంగా ప్రకటించి ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం అనేది గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, 11వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, తెలంగాణ ఉద్యమ నాయకులు లకావత్ దేవిలాల్ నాయక్, 13వార్డు మాజీ కౌన్సిలర్ కడగంచి పద్మ, ఎఎంసీ మాజీ వైస్ చైర్మన్ బరావత్ లాల్ సింగ్, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, ఇల్లందు మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె గాజి, ఇల్లందు పట్టణ నాయకులు పాబోలు కిరణ్, బొడ్డుపల్లి సతీష్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం&యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాలహరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్,నీలం రాజశేఖర్, నెమలి నిఖిల్, కొండ్రు రవికాంత్, వార.రమేష్, పుందూరి లక్ష్మీనారాయణ, బజారు సత్యనారాయణ, బండ పోశం, గైనీ శ్రీహరి, సల్మా, రెహానా, శ్రీదేవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ఈసీఐఎల్ లో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, ప్రభుదాస్, బొంతు శ్రీదేవి , మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఇండియా) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, ఐలమ్మ విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ.నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆయోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి భావితరాలకు మహనీయురాలి తెలిపారు, ఈ కార్యక్రమంలో,కాసం మహిపాల్ రెడ్డి నాగిళ్ల బాల్రెడ్డి, నీరుకొండ సతీష్ బాబు రహిం కందాడి సుదర్శన్ రెడ్డి రాములు యాదవ్ చక్రపాణి గౌడ్ చల్ల ప్రభాకర్ ఆంజనేయులు కనకరాజు గౌడ్ సప్పిడి శ్రీనివాస్ మనమ్మ రాజిరెడ్డి లక్ష్మీనారాయణ యాదగిరిరావు చంద్రశేఖర్, రాజన్న, బేతాళ బాలరాజు తెలంగాణ రజక సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనిగరం అశోక్, రాష్ట్ర అధ్యక్షులు ముంజంపల్లి రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజు సోమయ్య రాష్ట్ర కార్యదర్శి సకినాల రవి. రాష్ట్ర కోశాధికారి జంజీరాల సత్యనారాయణ, రత్నాల కనకయ్య, పెద్దాపురం కుమార్ , పైండ్ల సాయి, కొమురయ్య లింగయ్య, వెంకన్న ,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట ప్రజా స్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం తేర్యాల గ్రామంలో కంచర్ల లక్ష్మీ సిద్ధయ్య లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు...ఈ సంధర్భంగా ఆ లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం పట్టుబట్టలు, యటాను అందజేశారు. నియోజకవర్గంలో త్వరితగతిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నారు.రెండో విడతలో మరో కొంత నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు.

## వీరనారి చాకలి అయిలమ్మ విగ్రహ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి , సెప్టెంబర్ 26 ప్రజా స్ఫూర్తి : వలిగొండ పట్టణంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి . ఈ కార్యక్రమంలో పలువురు రజక సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తరతరులు పాల్గొన్నారు



## శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయం లో
# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాస్ఫూర్తి, కాప్రా : కాప్రా శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాప్రాలో పురాతన చారిత్రక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నిర్వహింబడుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మీ దేవీ అలంకరణలో అమ్మవారిని దర్శించికుని సహస్ర దీపోత్సవ పూజ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్థించానన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , ఆలయ ఈఓ కృష్ణమాచార్యులు , మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ ,కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు , ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ , మేడ్చల్మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , జిల్లా ఏ ఎమ్ సి డైరెక్టర్ పూర్ణ యాదవ్ , జిల్లా ఏ ఎమ్ సి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , కాప్రా ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి,సంతోష్ చారి,సోమ్ నాథ్, కె రాజు, మూర్తుజా,అహ్మద్,భూపాల్ రెడ్డి, అజీజ్, నర్సింహా కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రశాంత్ గౌడ్, సభ్యులు ఇమ్రాన్ ,శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, ఉప్పల వినోద్ కుమార్, శ్రుడ్డి సత్యనారాయణ , శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.




# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ధర్నా

* ప్రభుత్వంపై, ఎమ్మెల్యేలపై జేఏసీ ఆగ్రహం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా జరిగింది. కాంట్రాక్టు కార్మికులకు సముచితమైన లాభాల బోనస్ ఇవ్వకపోవడంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.జేఏసీ రాష్ట్ర నాయకులు బి. మధు, షేక్ షావలి, మల్లెల రామనాథం, గూడెల్లి యాకయ్య, కరుణాకర్ మాట్లాడుతూ సింగరేణి ప్రకటించిన లాభాల వాటాలో 36 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందని తీవ్రంగా విమర్శించారు.కేవలం రూ.500 పెంచి కార్మికుల సమస్యలుపరిష్కరించామనుకోవడం అవమానకరమని అన్నారు.కార్మికుల ఓట్లతో గెలిచిన కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు.నాయకులు మరింతగా వ్యాఖ్యానిస్తూ లాభాల బోనస్ లో కనీసం రూ.20,000 ఇవ్వకపోతే ఉద్యమం కొనసాగుతుందనే హెచ్చరిక చేశారు.బోనస్ చట్టం ప్రకారం లాభాల్లో 20 శాతం వరకు బోనస్ కాంట్రాక్ట్ కార్మికులకు రావాలని, అలా గణిస్తే ప్రతి వర్కర్‌కి రూ.20 వేల రూపాయలు రావాల్సిందేనని వివరించారు.సింగరేణి 6,395 కోట్ల లాభాలు సాధించినా, కాంట్రాక్టు కార్మికులకు వాటా ఇవ్వకపోవడం అన్యాయమని, వేతనాలు పెంచకుండా వెట్టి చాకిరి చేయించడం దారుణమని అన్నారు.

* ప్రభుత్వంపై విమర్శలు

అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా వేతనాల పెంపుపై ఒక్క చర్య తీసుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.గతంలో పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలు ఇప్పుడు మౌనంగా ఉండటం ద్రోహమని ఎద్దేవా చేశారు.“సింగరేణి యాజమాన్యం దగ్గర కోట్ల రూపాయల దండుకుంటున్న ఎమ్మెల్యేలు, తమ స్వార్థం కోసం కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారు” అని ఆరోపించారు.

* జేఏసీ డిమాండ్లు

ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి 20,000 రూపాయల బోనస్ ప్రకటించాలి.జి.ఒ.కి అదనంగా వేతనాలను వెంటనే పెంచాలన్నారు. కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు కార్మికుల కోసం నోరు మెదపాలి.జేఏసీ నాయకులు స్పష్టం చేశారు “కార్మికుల హక్కులు ఇవ్వకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా గత టీఆర్ఎస్ ప్రభుత్వంలాగే గతి తప్పదు.”ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, సతీష్, తాండ్ర విజయ్, రాజశేఖర్, నుణావత్ విజయ్, గూగులోత్ సక్రాం, మాతంగి రాజేష్, భాస్కర్, రాణి, సునీల్, రాధ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయతో అంతా బాగుండాలి

* పల్లకి సేవలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలోని జగన్నాథపురం పెద్దమ్మతల్లి గుడిలో దుర్గాదేవి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి మహాలక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చారు. కుంకుమ పూజకు హాజరైన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావుతో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెద్దమ్మ తల్లి దయతో అంత బాగుండాలని అందరిపై ఆమె ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ కమిటీ సభ్యులు బాదర్ల జోషి, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్, జిల్లా సెక్రటరీ వెంకట్ యాదవ్,అప్పారావు , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

* రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు..
* 56 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ..



అందోలు, ప్రజాస్ఫూర్తి : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు అన్నారు. శుక్రవారం వట్ పల్లి రైతువేదిక లో 48 కల్యాణలక్ష్మి, 8షాదీ ముబారక్ చెక్కులను పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ తో కలిసి పంపించేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు వెళ్తోందన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని, రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నప్పటికీ కూడా పేదలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఇంకా పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రభుత్వం చేపట్టనుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని ప్ర వేశపెట్టి అమలు పరుస్తుందన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 21 కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ జోషి, మాజీ జెడ్పిటిసి నారాయణ గౌడ్,మాజీ సర్పంచ్ సంగారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, సుధాకర్, పెద్దన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

* టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: నలుగురికి సేవ చేస్తూనే ఆటో మొబైల్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రీమ్ ఆటో మొబైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగా సీతారాములు మాట్లాడుతు సేవా కార్యక్రమాల ద్వారా జిల్లా వాసులకు సుపరిచితుడైన గుండపునేని సతీష్‌నలుగురి ఉపయోగ పడే విధంగా కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ పెట్టి పేద విద్యార్థులకు అండగా నిలబడ్డ విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల కార్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆటోమొబైల్ రంగ వ్యాపారంలో అడుగుపెట్టి నేడు అందరికి అందుబాటులో ధరల్లో వాహన స్పేర్ పార్ట్స్ అందించాలనే సుప్రీమ్ ఆటో మొబైల్ షోరూమ్ నెలకొల్పడం అభినందనీయమని యువత సతీష్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో.. మునుగోడును అగ్రగామిగా నిలుపుతా

* **రాజకీయ నాయకులు ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి**
* **తంగడపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ**
* **మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చాకలి ఐలమ్మ స్ఫూర్తితో.. మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామంలో తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన కులానికి చెందిన మహిళ అయి ఉండి, భూమి కొరకు, భుక్తి కొరకు ఐలమ్మ చేసిన పోరాటం గొప్పదన్నారు. గొప్ప కులంలో పుట్టినంత మాత్రాన గొప్ప వ్యక్తులు కారని, వ్యక్తిత్వాన్ని బట్టి గొప్పవాళ్లు అవుతారన్నారు. కులం కన్నా వ్యక్తిత్వం గొప్పదన్నారు. ఆ రోజుల్లోనే ఒక మహిళ పేదల పక్షాన పోరాటం చేయడం గొప్ప విషయమన్నారు. అందరినీ ఆదరించి, వారి బాగోగులు చూస్తూ పేదవారి అభ్యున్నతి కోసం పోరాడేవాళ్లే చరిత్రలో నిలిచిపోతారన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, రాజకీయ నాయకులు పనిచేసినప్పుడే సమాజంలో పేదరికం ఉండదన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితాన్ని నేటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆమె ధైర్య సాహసాలు చరిత్రలో నిలిచిపోయాయని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బక్క శ్రీనాథ్, మోగుదాల రమేష్ గౌడ్, బండమీది మల్లేశం, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, పాశం సంజయ్ బాబు, దైద మోహన్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, రజక సహకార సంఘం అధ్యక్షుడు కేతరాజు గోపాల్, ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ రావుల స్వామి, చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కేతరాజు రాజు, రజక కమిటీ గౌరవ అధ్యక్షుడు కేతరాజు అచ్చయ్య, ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య రాజయ్య, ముత్యాలమ్మ దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కేతరాజు నరసింహ, రజక కమిటీ మండల ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంఖు కళాకృతుల జగన్నాథ్.. భావితరాలకు స్ఫూర్తి



పూరీ: ఒడిశాలోని పూరీకి చెందిన ప్రఖ్యాత శంఖు కళాకారుడు జగన్నాథ్ ప్రధాన్.. సంప్రదాయ శంఖు ఆకృతులకు ఆధునికత, కళాత్మకత జోడించి సరికొత్త రూపాల్లో తయారు చేస్తున్నారు. 25 ఏళ్లుగా ఈ వృత్తిలో కొనసాగుతున్న ఆయన.. తనదైన కళా నైపుణ్యాలతో జాతీయ స్థాయిలోనూ అవార్డులు సొంతం చేసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా వీటికి గుర్తింపు తేవడమే తన లక్ష్యమంటున్నాడు. జగన్నాథ్ తండ్రి రఘునాథ్ మోహపాత్ర కూడా శంఖు కళాకారుడు. ఆయన నుంచి నైపుణ్యాలను నేర్చుకున్న ప్రధాన్.. శంఖులతో గృహాలంకరణ వస్తువులు, పెయింటింగ్స్, ఆభరణాలు తదితర వస్తువుల్ని తయారు చేయడం మొదలు పెట్టారు. శారీ పిన్నులు, లాకెట్‌లు, పెన్ను స్టాండ్‌లు మొదలుకొని.. బొమ్మలు, విగ్రహాలు, అనేక అలంకరణ వస్తువులను శంఖులతో తయారు చేస్తుండడంతో స్థానికంగా ఎంతో ప్రాచుర్యం పొందారు. ఈ కళాకృతులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక పద్ధతిని అనుసరిస్తూ విభిన్న పెయింటింగ్‌లతో వాటిని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక యువత, మహిళలకు శిక్షణ ఇస్తున్న ఆయన పూరీలోనే దాదాపు 50 కుటుంబాలకు సహకారం అందించినట్లు చెప్పారు. అనేక ఎగ్జిబిషన్‌లలో తన ఉత్పత్తులను ప్రదర్శిస్తూ వీటికి ప్రాచుర్యం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. తన కళా నైపుణ్యాలతో రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ మంచి గుర్తింపు పొందారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నుంచి జాతీయ అవార్డును అందుకోవడంతోపాటు మాజీ ప్రధాని వాజ్‌పేయీ వంటి అగ్రనేతల ప్రశంసలూ అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలు అవార్డులు పొందడంతో పాటు హరిణాయా నుంచీ పురస్కారం పొందారు. సొంతగా వృత్తి నైపుణ్యాలను ప్రదర్శిస్తూ భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు: విదేశాంగ శాఖ



డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి నెల మొదలుకొని ఇప్పటివరకు 2,417 మంది అమెరికా నుంచి భారత్‌కు వచ్చారని శుక్రవారం విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. వారిలో కొందరు బహిష్కరణకు గురికాగా.. మరికొందరు అక్కడ ఉండలేక తిరిగి వచ్చినవారని చెప్పారు. ''భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది. అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది. ఏదైనా దేశంలో భారతీయులు ఎవరైనా చట్టపరమైన హోదా లేకుండా ఉంటే.. వారి నేపథ్యాన్ని తనిఖీ చేసి నిర్ధారించుకుంటాం. తర్వాత వారిని తిరిగి తీసుకువస్తాం. అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం'' అని జైశ్వాల్ వెల్లడించారు. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానాల్లో వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. ఆ వ్యవహారంపై గతంలో భారత ప్రభుత్వం స్పందించిన సంగతి తెలిసిందే. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది.



### కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో

## ఘనంగా కుంకుమ పూజా కార్యక్రమం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అవతారమెత్తగా, ఆలయ ప్రాంగణం భక్తుల సందడి, హారతుల ఘోషలతో మారుమ్రోగింది. సాయంత్రం జరిగిన కుంకుమ పూజలో సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టర్ల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ ఎస్.ఇ. రాజేంద్ర ప్రసాద్, ఏ.ఈ. కరుణాకర్ రెడ్డి, జై సివిల్ రవికుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ గడిపల్లి కవిత, మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల పార్వతి, కనుకుంట్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బండారి రుక్మాంగదర్, పివివి సత్యనారాయణ, బొంతల శ్రీనివాస్, మొయ్య, సూర్యనారాయణ, సూరపనేని భాస్కర్, సోమశేఖర్, రంగయ్య శెట్టి, సాయి ప్రసాద్, కాపు మధు తదితరులు పాల్గొన్నారు. సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు సమష్టిగా నిర్వహించిన ఈ కుంకుమ పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది.

## ఘనంగా వికలాంగుల హక్కుల ఫోరమ్ సామర్థ్య ఉత్సవం 2025



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : సికింద్రాబాద్ లోని మనో వికాస్ నగర్ లో గల ఎన్ఐఈపీఐడీ ఆడిటోరియంలో వికలాంగుల హక్కుల ఫోరమ్ సామర్థ్య ఉత్సవం 2025 శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు కు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో దివ్యంగులను పరీక్షించే పరీక్షలు చేశారు. దీని లో 9 సంవత్సరాలనుండి 80 సంవత్సరాలవరకు ఉన్న 586 మందిని పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్ఐఈపీఐడీ డైరెక్టర్ మేజర్ డాక్టర్ రామ్ కుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, కొల్లి నాగేశ్వర్, ధనుంజయ, దివ్యంగుల అధ్యక్షులు శ్రీనివాస్ , దివ్యంగుల సంఘ ప్రముఖులు అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాందేవ్ రావు ఆసుపత్రి కన్సల్టెంట్స్, డిఎంఓలు , నర్సరీ, ఫార్మసీ సిబ్బంది, ల్యాబ్ ,డెంటల్ తదితరులు పాల్గొని దివ్యంగులను పరీక్షించారు. ఈ క్యాంపు చేయడం చాలా ఆనందం గా ఉందని రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. దివ్యంగులకు మరింత సేవలు అందించాలని విక్రందేవ్ రావు, మీరా రావ్, అపర్ణ రావ్, ప్రశాంత్ రెడ్డీలు అన్నారు. ఈ క్యాంపు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ ఎన్. యోబు ప్రత్యేక పర్యవేక్షణలో జరిగింది. ఈ క్యాంపు లో డాక్టర్లు మని, అక్షిత, అయేషా, ప్రసన్న, కల్పన, శ్రవణ్ రెడ్డి, భావన, రుక్మాల్ రూప, భాగ్య, సృజన, ఠాగూర్ , నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిహార్ ఎన్నికల వేళ లాలూ తనయుడి కొత్త పార్టీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. 'జనశక్తి జనతా దళ్' పేరిట పార్టీని స్థాపిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ప్రకటించారు. బ్లాక్ బోర్డును పార్టీ గుర్తుగా పేర్కొన్నారు. పార్టీ పోస్టర్‌లో మహాత్మా గాంధీ, బీఆర్ అంబేడ్కర్, రామ్‌మనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్ వంటి ప్రముఖ నాయకుల చిత్రాలను పొందుపరిచారు. పోస్టర్‌లో 'సామాజిక న్యాయం, సామాజిక హక్కులు, సంపూర్ణ మార్పు' అనే నినాదాలను ఉంచారు. 'బిహార్ సంపూర్ణ అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తాం. కొత్త వ్యవస్థను పునాది నుంచి నిర్మించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. బిహార్ పూర్తి అభివృద్ధి కోసం దీర్ఘకాల పోరాటానికి సిద్ధమయ్యాం' అని తేజ్ ప్రతాప్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్‌ను మే 25న పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరించారు. తమ కుమారుడు వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించేలా చేస్తున్న చర్యలు.. సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న సమష్టిపోరాటాన్ని



బలహీనపరుస్తున్నాయని లాలూ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కారణాల వల్ల అతడిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## హైదరాబాద్ వేదికగా భారతదేశంలోనే తొలి 'గ్లోబల్ సెమీకండక్టర్ కాన్‌స్టిట్యూషన్' సదస్సు

* **గ్లోబల్ చిప్ ఎకోసిస్టమ్‌కు రోడ్‌మ్యాప్ రూపొందించనున్న సదస్సు**

హైదరాబాద్, సెప్టెంబర్ 26, 2025: టెక్నాలజీ చిప్ ఇన్నోవేషన్ ప్రోగ్రాం (టీచిప్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27 నుంచి 28 వరకు హైదరాబాద్ నగరంలో నిర్వహించబోయే టీచిప్ సెమీకాన్ రాజ్యాంగ సదస్సు 2025 సెమీకండక్టర్ రంగానికి ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలు, విద్యా మరియు శాస్త్ర సాంకేతిక రంగాలకు చెందిన ప్రముఖులు ఈ సదస్సులో భాగస్వాములుకానున్నారు. ఈ సదస్సు ద్వారా 'గ్లోబల్ సెమీకండక్టర్ కాన్‌స్టిట్యూషన్' అనే మార్గసూచక రాజ్యాంగం రూపుదిద్దుకోనుంది. ఈ సదస్సు సాధారణంగా జరిగే సాంకేతిక సమావేశం కాదని, భవిష్యత్తు కోసం ఒక స్పష్టమైన దిశను నిర్దేశించేందుకు తీసుకున్న కీలక ప్రయత్నమని నిర్వాహకులు తెలిపారు. టాలెంట్, డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్, అప్లికేషన్స్ అనే నాలుగు ముఖ్యమైన అంశాలపై ఆధారపడిన టీచిప్ వ్యూహం ఆధారంగా ఇది సెమీకండక్టర్ ఆలోచన విధానానికి ప్రతి ఘట్టాన్ని అభివృద్ధి చేసే దిశగా ఒక రోడ్‌మ్యాప్‌గా పని చేయనుంది. ఈ రెండు రోజుల సదస్సులో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి కీలక అధికారులతో పాటు ఎలక్ట్రానిక్స్, విద్యా మరియు రక్షణ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి, ప్రధాన యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు, ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల విభాగాధిపతులు, ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్ (ఐఈఎస్ఏ) డైరెక్టర్ డా. కె. జి. విశ్వనాథన్, క్వాంటం టెక్నాలజీస్ డైరెక్టర్ శ్రీ చెల్లె వెంకట రామరాజు తదితరులు పాల్గొంటారు. అంతర్జాతీయ స్థాయిలో తైవాన్‌కు చెందిన నేషనల్ యాంగ్ మింగ్ చియో టంగ్ యూనివర్శిటీ (ఎన్ వై సి యు), తైవాన్ సెమీకండక్టర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (టిఎస్ఆర్ఐ), ఏఆర్ఎం, జియుఎస్ టెక్నాలజీ సంస్థల ప్రతినిధులు సదస్సుకు హాజరవుతారు. గస్ టెక్నాలజీ సీఈఓ సీసీ ఛాంగ్ ప్రత్యేక ఆహ్వానితులుగా రానున్నారు. ఈ సదస్సులో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ అభివృద్ధి చేసిన స్వదేశీ చిప్‌ను మొట్టమొదటిసారిగా ప్రజలకు పరిచయం చేయనున్నారు. ఇది భారతదేశం సెమీకండక్టర్ రంగంలో తన సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడంలో ఒక మైలురాయి కానుంది. సదస్సులో సెమీకండక్టర్ రంగంపై అనుభవజ్ఞుల "టి చిప్" మరియు వివిధ సంస్థల మధ్య అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరగనున్నాయి. చివరగా జరిగే నెట్‌వర్కింగ్ డిన్నర్‌లో సెమీకండక్టర్ రంగానికి సంబంధించిన ప్రముఖులు భవిష్యత్తు సహకార మార్గాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా టీచిప్ చైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ, "టీచిప్ సెమీకాన్ రాజ్యాంగ సదస్సు ఒక సాధారణ ఈవెంట్ కాదు, ఇది ఒక ఉద్యమం. ప్రభుత్వ, విద్య, పరిశ్రమ రంగాల నేతలు అంతర్జాతీయ ప్రతినిధులతో కలిసి హైదరాబాద్‌లో గ్లోబల్ సెమీకండక్టర్ రంగానికి ఒక మార్గదర్శక రాజ్యాంగాన్ని రూపొందించనున్నారు. తెలంగాణలో ఇది ప్రారంభ బిందువుగా ఉంటే, లక్ష్యం మాత్రం భారత్‌తో పాటు ప్రపంచాన్ని సేవ చేయడమే" అని పేర్కొన్నారు.

## దుర్గ మాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తంగడపల్లి గ్రామం 15వ వార్డు లో ప్రియదర్శిని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచన.. తెలంగాణ వ్యాప్తంగా రెడ్ అలర్ట్

హైదరాబాద్: మహారాష్ట్ర నుంచి తెలంగాణ,కర్ణాటక మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 3.1కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో తెలంగాణలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో 21 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. మరోవైపు బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. వాయవ్య, మధ్య బంగాళాఖాతం సమీపంలో పూరీ తీరానికి దక్షిణ ఆగ్నేయంగా 60కి.మీ దూరంలో, గోపాల్‌పూర్‌నకు తూర్పుదిశలో కేంద్రీకృతమైంది. క్రమంగా వాయవ్య దిశగా పయనిస్తోంది. పూరీ, కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా,



అన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో 12 నుంచి 20 సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాయలసీమలో 510 సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తీరం వెంబడి గంటకు 40 60కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది.

## తెలంగాణలో మండల, జిల్లా పరిషత్ రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు చేస్తూ జీవో

హైదరాబాద్: రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీల రిజర్వేషన్ల విధానంపై పంచాయతీ రాజ్ శాఖ జీవో జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్టు జీవోలో పేర్కొన్నారు. బీసీలకు కులగణన డేటా ఆధారంగా రిజర్వేషన్లు కల్పించారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అధికార యంత్రాంగం సిద్ధం చేసింది.శనివారం రాజకీయ పార్టీల సమక్షంలో డ్రా ద్వారా మహిళా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. మండల, జిల్లా పరిషత్‌లకు ముందుగా ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల తర్వాత పంచాయతీ ఎన్నికలు జరిపే అవకాశమున్నట్టు సమాచారం. పంచాయతీలు, వార్డుల్లో




రిజర్వేషన్ల విధివిధానాలపై కూడా జీవో జారీ అయింది.

# తెలంగాణ నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి నియమితులయ్యారు. 1994 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్నారు.

*** న్యాయవాది నుంచి డీజీపీ వరకు.. శివధర్‌రెడ్డి ప్రస్థానం**

నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామం. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. ఆ తర్వాత సివిల్స్‌కు ఎంపికై.. 1994లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశం పొందారు. ఏఎస్పీగా విశాఖ జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పనిచేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్ గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలందించారు. ఎస్పీగా, డీఐజీ ఎస్ఐబీగా మావోయిస్టుల అణిచివేతలో కీలక పాత్ర పోషించారు. 20142016 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు.



నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు ఎస్పీగా పని చేస్తున్న సమయంలో అనేక సెన్సేషనల్ కేసులను పర్యవేక్షించారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పుల్లో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో అన్ని వర్గాల ప్రజల్లో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్థంగా కాపాడారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ గా పనిచేసిన సమయంలో రహదారి భద్రత కోసం Arrive Alive క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్ గా, డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఏర్పడిన కేసీఆర్ ప్రభుత్వం హుటాహుటిన ఆయన్ను నిఘా విభాగాధిపతిగా నియమించింది. ఆ సమయంలోనే నల్గొండ జిల్లా జానకీపురంలో సిమీ ఉగ్రవాదుల కలకలం, వరంగల్ జిల్లా ఆలేరు వద్ద వికారుద్దీన్ తదితరుల ఎన్‌కౌంటర్, షాద్‌నగర్ వద్ద జరిగిన కాల్పుల్లో నేరగాడు నయీం హతం వంటి ఘటనలు జరిగాయి. 2016 సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను అకస్మాత్తుగా అక్కణ్నుంచి బదిలీచేసి, అదనపు డీజీ (పర్సనల్)గా నియమించింది. 2022 వరకూ అక్కడే పనిచేసిన ఆయన, ఆ సంవత్సరం డిసెంబరు నెలలో అదనపు డీజీ రైల్వేస్‌గా నియమితులయ్యారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మళ్ళీ శివధర్ రెడ్డి నియమించారు. ఆగస్టు 2024లో డీజీగా పదోన్నతి పొందారు. గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులు అందుకున్నారు.



## ముత్యాల పందిరిలో మలయప్ప స్వామి

తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారికి ముత్యపు పందిరి వాహనసేవ జరిగింది. శ్రీవారి ఆలయంలోని కల్యాణోత్సవ మండపంలో ముత్యపు పందిరి వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు కాళీయమర్దనుడి అలంకరణలో అభయ ప్రదానం చేశారు. మాడ వీధుల్లో వివిధ కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి వాహనసేవలో పాల్గొని కర్పూర హారతులు సమర్పించారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.




## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రేపు ఈసీ కీలక సమావేశం

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ క్రమంలో శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ప్రణాళికను ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ విడుదల చేసింది. తెలంగాణలో 12,760 పంచాయతీలు, 1,12,534 వార్డులు, 565 జడ్పీటీసీలు, 5,763 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ప్రత్యక్ష ఎన్నికల అనంతరం పరోక్షంగా 565 మండల పరిషత్‌లు, 31 జిల్లా పరిషత్‌లకు ఛైర్‌పర్సన్ల ఎన్నికలను నిర్వహిస్తామని పేర్కొంది. రేపు సాయంత్రం రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశమున్నట్టు సమాచారం.

## హైదరాబాద్‌లో లగ్జరీ కార్ల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయాల్లో ఈడీ సోదాలు

హైదరాబాద్: నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు.




*** ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నాం: బండి సంజయ్**

అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు కొనుగోలుదారులపైనా విచారణ జరపాలన్నారు.

## ఎల్ అండ్ టీ నిష్క్రమణ.. తెలంగాణ ప్రభుత్వానికి మాయని మచ్చ: కేటీఆర్

హైదరాబాద్: గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. "400కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా



మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ కోరింది. అందుకు రేవంత్‌రెడ్డి ఒప్పుకోలేదు. అప్పటి నుంచే సీఎం, ఎల్ అండ్ టీ మధ్య గొడవ మొదలైంది. రేవంత్‌రెడ్డి వల్ల ఆ సంస్థ చాలా ఇబ్బంది పడింది. ఆయన వైఖరి వల్లే ఆ సంస్థ వెళ్లిపోతోంది. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

# దసరా రద్దీ.. తాత్కాలిక స్టాప్‌లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్: దసరా పండుగ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీని నియంత్రించేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా.. ఈనెల 26 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు పదిరోజుల పాటు తాత్కాలిక రైళ్ల స్టాప్‌లను ప్రకటించింది. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వెళ్లే రైళ్లు...హైటెక్ సిటీ, లింగంపల్లి, చర్లపల్లి స్టేషన్లలో కూడా ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ప్రయాణికులు సికింద్రాబాద్ స్టేషన్‌కు రాకుండానే.. ఆయా స్టేషన్ల నుంచే ప్రయాణించే వెసులుబాటు ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.

* హైటెక్ సిటీ స్టేషన్: విశాఖపట్నం లింగంపల్లి, హడప్సర్‌కాజీపేటతో పాటు సహా ఆరు రైళ్లకు తాత్కాలిక స్టాప్‌లు ఉంటాయి.
* హైటెక్ సిటీ, చర్లపల్లి స్టేషన్లు: నరసాపూర్ లింగంపల్లి, కాకినాడ టౌన్‌లింగంపల్లి సహా మరో నాలుగు రైళ్లు రెండు స్టేషన్లలో ఆగుతాయి.
* చర్లపల్లి స్టేషన్: సికింద్రాబాద్‌దానపూర్, దానపూర్‌సికింద్రాబాద్ రైళ్లకు తాత్కాలిక స్టాప్‌లను ప్రకటించారు.
* లింగంపల్లి స్టేషన్: సికింద్రాబాద్ రాజ్‌కోట్, హైదరాబాద్CST ముంబైతో సహా ఎనిమిది రైళ్లకు తాత్కాలిక స్టాప్‌లు ఏర్పాటు చేశారు.

# ఓజీ తొలిరోజు 154 కోట్ల కలెక్షన్



టాకీస్: సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' విడుదలైంది. ఫ్యాన్స్ ఆశించినట్టే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత వసూలు చేసిందన్న ప్రశ్నకు చిత్ర బృందం తాజాగా సమాధానమిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ.154కోట్లకుపైగా వసూలు చేసిందని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పవర్‌ఫుల్ పోస్టర్ పంచుకుంటూ 'ఇది పవన్ కల్యాణ్ సినిమా. చరిత్రను ఓజీ చెరిపేసింది' అని క్యాప్షన్ పెట్టింది.

# నవీన్ పోలిశెట్టి.. అనగనగా ఒకరాజు

**టాకీస్:** నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీ-మ్ షేర్ చేసింది. నటీ-నటు-లిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్లు-గా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీ-మ్ షేర్ చేసింది. తనదైన కామెడీ -టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్థం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీ-జర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి



మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. టీజర్ లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటాపోటీగా నవ్వులు పంచారు. వినోదాల వేడుకకు వేదికగా ఈ టీజర్ నిలిచింది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నవీన్ యొక్క అద్భుతమైన కామెడీ -టైమింగ్ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీ-జర్ నిలిచింది. కేవలం ఒక నిమిషం కంటే ఎక్కువ నిడివితో రూపొందిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అంతేకాకుండా హాస్యం, తాజాదనం మరియు కమర్షియల్ పంచ్‌లను మిళితం చేసే చిత్రాలను ఎంచుకోవడంలో నవీన్ పొలిశెట్టి నైపుణ్యాన్ని పునరుద్ఘాటించింది. టీ-జర్ చూసిన ప్రతి ఒక్కరూ నవీన్ ఖాతాలో మరో ఘన విజయం ఖాయమని ప్రశంసలు కురిపిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగ ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.



# పూజా హెగ్డేని వదలని బ్యాడ్ లక్..

## స్పెషల్ సాంగ్ చేసిన కలిసిరాని అదృష్టం

టాకీస్: హీరోయిన్ పూజా హెగ్డే గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు కొన్ని సంవత్సరాల క్రితం వరకు తెలుగు చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా వెలుగొందింది అందాల తార. తెలుగు చిత్ర పరిశ్రమలో వరుస హిట్ చిత్రాలను అందించిన ఘనత పూజా హెగ్డేకి దక్కింది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన ఈ అమ్మడు.. ముకుంద, ఒక లైలా కోసం సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైంది. కెరీర్ మొదట్లో ఫ్లాపులే అందుకున్నప్పటికీ అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. దీంతో ఈ బ్యూటీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, గద్దలకొండ గణేష్, అలా వైకుంఠపురంలో వంటి చిత్రాలతో వరుసగా హిట్లు అందుకుంది. అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే వరుస హిట్లే కాదు.. ఆ తర్వాత వచ్చిన ఫ్లాపులు అమ్మాడి కెరీర్ ను అయోమయంలో పడేశాయి. రాధేశ్యామ్, ఆచార్య, బీస్ట్ చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో పూజా సైలెంట్ అయ్యింది. కొన్నాళ్లుగా తెలుగు, తమిళంలో అవకాశాలు తగ్గిపోవడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ కూడా ఫ్లాపులే ఎదురుకావడంతో కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉ ండిపోయింది. ఇక ఇటీవలే రెట్రో మూవీతో సౌత్ లోకి రీఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా సైతం నిరాశపరచడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ చిత్రంలో అదరగొట్టింది. ఇందులో మోనికా అంటూ స్పెషల్ పాటలో స్టెప్పులతో ఓ ఊపు ఊపేసింది. కానీ ఆ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది.

## వెంకీ సినిమా కోసం త్రివిక్రమ్ కొత్త టీమ్



టాకీస్: 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ అక్టోబర్‌లో రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఒక విషయం వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తన టీమ్ మొత్తాన్ని మార్చినట్లు- తెలుస్తుంది. కొత్తవారిని ఈ సినిమా కోసం తీసుకున్నట్లు- ఫిల్మ్ నగర్‌లో టాక్ నడుస్తుంది. అయితే ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

# ఓటీటీలోకి వస్తున్న మదరాసి



**టాకీస్:** అమరన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'మదరాసి' అంటూ వచ్చి సూపర్ హిట్‌ను అందుకున్నాడు తమిళ నటుడు శివ కార్తికేయన్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ- అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అక్టోబర్ 1నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.

# తల్లి కాబోతున్న పవన్ కళ్యాణ్ హీరోయిన్..

## వైరల్ అవుతున్న బేబిబంప్ పిక్స్

**టాకీస్:** టాలీవుడ్‌లో వెన్నెల సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన పార్వతి మెల్టన్, జల్సా మూవీలో పవన్ కళ్యాణ్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత గేమ్, అల్లరే అల్లరి, మధుమాసం వంటి సినిమాల్లో నటించినప్పటికీ, జల్సా మూవీ మాత్రమే ఆమెకు పేరు తీసుకువచ్చింది. అయితే ఆ సినిమాలో ఇలియానా మెయిన్ హీరోయిన్‌గా ఉండటంతో, పార్వతికి హీరోయిన్‌గా పెద్దగా పేరు రాలేదు. ఆ తర్వాత మహేష్ బాబు దూకుడు , బాలకృష్ణ శ్రీమన్నారాయణ వంటి సినిమాల్లో ఐటమ్ సాంగ్స్‌లో హొయలు పోయింది. అనంతరం సినీ రంగానికి దూరమై, 2012లో అమెరికాలోని ఓ బిజినెస్ మ్యాన్‌ను వివాహం చేసుకుని అక్కడే సెటిల్ అయ్యింది.

ఇటీవల పార్వతి మెల్టన్ పెళ్లైన 13 ఏళ్ల తర్వాత తల్లి కాబోతున్నానని ఆనందకరమైన వార్తను అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న ఆమె బేబీ బంప్ ఫోటోషూట్ చేయించుకుని సోషల్ మీడియాలో షేర్ చేసింది. వైట్ డ్రెస్‌లో గర్భిణీ సౌందర్యాన్ని అద్దిన ఆమె తాజా ఫోటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలు చూసిన అభిమానులు, "తల్లి అవుతున్నా కూడా హాట్‌నెస్ ఏమాత్రం తగ్గలేదు" అంటూ కామెంట్లు చేస్తున్నారు.



మరోవైపు, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి షాకింగ్ విషయాలు వెల్లడించిన ఆమె, "ఇండస్ట్రీలో ఉ న్నప్పుడు కొంతమంది డైరెక్టర్ల వల్లే నా కెరీర్ నాశనమైంది" అని చెప్పింది. పేర్లు చెప్పక పోయినా, నెటిజన్లు మాత్రం కొన్ని పేర్లను సోషల్ మీడియాలో చర్చిస్తున్నారు. ఇప్పుడు తల్లి కాబోతున్న ఆనందంలో ఉన్న పార్వతి మెల్టన్, బిడ్డ పుట్టిన తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇస్తుందా లేదా అనేది చూడాలి. అయితే పెళ్లైన 13 ఏళ్ల తర్వాత పార్వతి తల్లి కావడంతో ఈ అమ్మడు ఉపాసన రికార్డ్ బ్రేక్ చేసిందని కామెంట్ చేస్తున్నారు. రామ్ చరణ్- ఉపాసన దంపతలు కూడా చాలా ఏళ్ల తర్వాత పిల్లలని ప్లాన్ చేసిన విషయం తెలిసిందే.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.